విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు విద్యార్థులకు ఉద్బోధించారు. నూతన సంవత్సరం పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం జిల్లా కలెక్టరు నగరం లోని వాత్సల్య అనాథ శరణాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ నిర్వహిస్తున్న ఉన్నత పాఠశాలను, వంటగదిని, డైనింగ్ హాలును, వసతి గృహాన్ని కలెక్టర్ పరిశీలించి నిర్వాహకులు సాంబ శివ రావు, విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. శరణాలయం నిర్వహణ, వసతి ఏర్పాట్లు, విద్యార్థుల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వారు నేర్చుకున్న వేదాలు భగవద్గీత శ్లోకాలు కలెక్టర్ కు వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అమ్మఒడి పథకం మొదట్లో వర్తించనప్పుడు ఆ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి శరణాలయంలోని 64 మంది విద్యార్థులకు మంజూరయ్యేలాగా కృషి చేసినందుకు ఈ సందర్భంగా నిర్వాహకులు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం కలెక్టర్ ఆశ్రమానికి బెడ్‌షీట్లు ,స్వీట్లు, పండ్లు, నోటు పుస్తకాలు తదితర స్టేషనరీ వస్తువులు, బూట్లు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ వారు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జిల్లా యంత్రాంగం తరపున వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు.

నిరుపేదల సంక్షేమం గురించి పరితపించే ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి..

మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: నిరుపేదలు, బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమం గురించి నిరంతరం పరితపించే ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం వెంకటాచలం మండలం ఎర్రగుంట గ్రామంలోని కమ్యూనిటీ హాల్లో సర్వేపల్లి నియోజకవర్గంలో కొత్తగా మంజూరైన సామాజిక పెన్షన్స్ అందజేసే కార్యక్రమంలో మంత్రి కాకాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి మాట్లాడుతూ గతంలో సామాజిక పెన్షన్ మంజూరు కావాలంటే ఆయా గ్రామాలలో అప్పటికే పెన్షన్ తీసుకుంటున్న వ్యక్తులు మరణించి నప్పుడు మాత్రమే మంజూరు చేసే దౌర్భాగ్యపు పరిస్థితులు ఉండేవని, ప్రస్తుతం పెన్షన్ మంజూరుకు నిర్దేశించిన అర్హతలు ఉంటే దరఖాస్తు చేసుకున్న 21 రోజుల్లో అన్నింటిని పరిశీలించి మంజూరు చేస్తున్నామన్నారు. సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థ ల ద్వారా అర్హతలు ఉన్న ప్రతి ఒక్కరికి అందిస్తున్నామన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో కొత్తగా 1423 మందికి పెన్షన్లు మంజూరు చేసామన్నారు. అదేవిధంగా సాధారణ పరిశీలనలో భాగంగా 1249 మందికి అర్హతల నోటీసులు జారీచేయగా, అందులో 1228 మందికి పెన్షన్లు కొనసాగిస్తున్నట్లుగా తెలిపారు. గత ప్రభుత్వంలో వివిధ రకాల సామాజిక పెన్షన్లు 39 లక్షల మందికి 400 కోట్లు ఖర్చు చేయగా, ప్రస్తుత జగనన్న ప్రభుత్వం వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, కళాకారులు లాంటి 64 లక్షల మందికి 1765 కోట్లు ప్రతి నెలా ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. పెన్షన్లు మొత్తం ను నెలకు 2000 నుండి క్రమంగా 3000 వరకు పెంచుకుంటూ పోతామన్న హామీ మేరకు ఈ నెల నుండి రు. 2750 ఇస్తున్నామన్నారు. ఈ విధంగా ఈ మూడు సంవత్సరాలలో రాష్ట్రంలో 62,500 కోట్లు పేదల కోసం ఖర్చు చేసామన్నారు. ఆంధ్ర రాష్ట్ర చరిత్రలోనే అరుదైన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారని, పేదల అభ్యున్నతి కోసం నిరంతరం పరితపిస్తారన్నారు. ఇటీవల గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా చిన్న చెరుకుల గ్రామానికి వెళ్ళినప్పుడు, పేద ఎస్ టీ మహిళలు ఎదురేగి తమ ఆనందాన్ని వెలిబుచ్చుతూ తమ గురించి ఇంత శ్రద్ధగా ఆలోచన చేసిన ముఖ్యమంత్రులు గతంలో లేరని, ఎప్పటికి సియం కు రుణపడి ఉంటామని తెలియజేశారన్నారు.ఆ తర్వాత మంత్రి కాకాణి ఎర్రగుంట ఎస్టీ కాలనీ లోని కొందరు వితంతువులు, వృద్ధులకు స్వయంగా పెంచిన పెన్షన్లు అందజేసి వారి ఆనందంలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి సాంబశివరెడ్డి ఎంపీడీవో సుస్మిత పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: 2023 నూతన సంవత్సరం సందర్భంగా , ఆదివారం సాయంత్రం సీపీఐ నెల్లూరు నగర సమితి కన్వీనర్ అరిగెల నాగేంద్రసాయి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు పార్టీ కార్యకర్తలు , ప్రజాసంఘాల నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. సీపీఐ సీనియర్ నాయకులు వి.రామరాజు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు షానవాజ్ ,జిల్లా సమితి సభ్యులు వాటంబేటి నాగేంద్ర బాబు , నగర నాయకులు సూరిశెట్టి నాగేంద్ర , సుబ్బరాయులు , సతీష్ , ప్రత్యూష్ , హరయ్య , లజపతి , నెల్లూరు రూరల్ మండల నాయకులు కొప్పోలు పెద్ద అంకయ్య , నాగయ్య, రమణయ్య పాల్గొన్నారు.

ఏపీఎన్జీవోస్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఏపీఎన్జీవో సంఘం, నెల్లూరు యన్ జీ ఓ భవనంలో జిల్లా అధ్యక్ష కార్య దర్శులు మన్నేపల్లి పెంచల రావు, నాయుడు. వెంకట స్వామి చేతుల మీదుగా ఏపీఎన్జీవో అధ్యక్షులు క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆంజనేయ వర్మ, కోశాధికారి బండారుపల్లి. వెంకటేశ్వర్లు, కృష్ణం రాజు, కిరణ్ కుమార్,యల్. పెంచలయ్య,మహిళా చైర్ పర్సన్ చిన్నమ్మ,రాష్ట్ర బధిర ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వి.కుమార్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్. మస్తానయ్య, టి.గంగాధర్, సహాయ అధ్యక్షులు పి.గిరి, ఉపాధ్యక్షులు వి.మాధవరెడ్డి, సంస్థ కార్యదర్శి వై.వినయ్‌కుమార్, సహాయ కార్యదర్శి ఈ ప్రారంభ కార్యక్రమంలో కె.కిషోర్, కోశాధికారి టి.తిరుమలరావు పాల్గొన్నారు. మహిళా కార్యదర్శి అర్ శివమాధవి, కార్యవర్గ సభ్యులు ఎ వైష్ణవి, వై శ్రీకాంత్, కె సునీల్ కుమార్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కురుగొండ్లను కలిసిన నాయకులు

విశాలాంధ్ర-రాపూరు: టీడీపీ వెంకటగిరి నియోజక వర్గ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ను నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం రాపూరు మండల స్థానికులు టీడీపీ మండల అధ్యక్షులు దందోలు వేంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ఎస్‌సి సెల్ అధ్యక్షులు పచ్చిగ ళ్ళరత్నం, పట్టణ అధ్యక్షులు ముక్తార్, తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొండ్ల పోడి రాఘవరెడ్డి, అహమ్మద్, నాయకులు, కురుగొండ్ల నివాసంలో శాలువ కప్పి పూలమాలతో పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

పాలవ్యానుఢీ- వ్యక్తి మృతి

విశాలాంధ్ర -వలేటివారి పాలెం: పాలవ్యాను ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకొంది. ఎస్.ఐ సుదర్శన్ యాదవ్ కథనం మేరకు శనివారం మధ్యాహ్నం 2గంటల సమయంలో కందుకూరు -వలేటి వారి పాలెం రోడ్డు లోని పోలినేనిపాలెం ఆంజనేయస్వామి గుడి సమీపంలో పోలినేనిపాలెం గ్రామానికి చెందిన అత్తింటి మాలకొండయ్య (71) తన పొలం పనులు ముగించుకొని తన స్వగ్రామం అయిన పోలినేనిపాలెం కు రోడ్డు పక్కన నడిచి వస్తుండగా కందుకూరు వైపు నుండి ఐపీ 39 యుఎ 7984 నెంబర్ గల పాలవ్యాను డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి అత్తింటి మాల కొండయ్యను ఢీకొంది. దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ సుదర్శన్ యాదవ్ తెలిపారు.

ఎఎస్‌పేట దర్గాలో భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు

విశాలాంధ్ర- అనుమసముద్రంపేట: ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా ఏఎస్పేట దర్గాకు భక్తులు పోటెత్తారు. ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా ,గ్రహ పీడితులకు స్వస్థత కలిగించే దైవంగా విరాజిల్లుతున్న శ్రీ హజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ వారి దర్గాలో నూతన సంవత్సర సందర్భంగా ఆదివారం వేలాదిగా భక్తులు తరలి వచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దర్గాలో వెలసి ఉన్న హజరత్ అమ్మాజీ ల సమాధుల వద్ద భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు .సమాధులపై గలేఫులు పూల దుప్పట్లు కప్పారు. ఈ సందర్భంగా దర్గా పీఠాధిపతి ప్రధాన పూజారి ఎస్ జి ఎన్ హాఫీజ్ పాషా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శ్రీ హజ్రత్ వారి ఆశీస్సులను భక్తులకు అందజేశారు. నూతన సంవత్సరంలో సుఖసంతోషాలతో పాడిపంటలతో ఉండాలని ఆశీర్వచనాలు అందజేశారు. ప్రపంచ మానవ హక్కుల సంఘం ఏపీ స్టేట్ వర్కింగ్ చైర్మన్ నాగిరెడ్డి వెంకటేశ్వర్లు ప్రార్థనలు చేశారు. అనంతరం పీఠాధిపతి హాఫీజ్ పాషా ను కలసి శుభాకాంక్షలు తెలియజేశారు .పలువురు భక్తులు వారి మొక్కులు తీర్చుకున్నారు.

రాంకుమార్ రెడ్డిని కలిసిన వైసిపి నాయకులు

విశాలాంధ్ర-రాపూరు: వైసీపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క మ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు చైర్మన్ నేదురుమల్లి రాంకుమార్ రెడ్డిని ఆంగ్లనూతనసంవత్సరం దినోత్స వం సందర్భంగా వాకాడు లోని ఆయన స్వగ్రామంలో రాపూ రు మండలం వైసీపీ నాయకులు దందోలు లక్ష్మీనారాయణరెడ్డి, కలపాటి మధుసూ దన్ రెడ్డి, బత్తిన సంజీవి రెడ్డి, నాయకులు శాలువ కప్పి పూల మాలలతో, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

పెంచిన పింఛను పంపిణీ

విశాలాంధ్ర-రాపూరు: ప్రభుత్వం అవ్వతాతకు అందిస్తున్న పెన్షన్ ఈనెల నుండి 250 రూపాయలు పెంచి 2,750 రూపాయ లు అందిస్తున్న సందర్భం గా రాపూరులో సచివాల యం 1 కన్వీనర్, 7 వార్డు సభ్యురాలు సయ్యద్ అరీఫా, వార్డు సభ్య లు వాలంటీర్ల తో కలసి అందించారు. రాష్ట్ర ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న పథకాలు గురించి వివరిస్తూ వాలంటీర్ల తో పాటు పంపిణీ చేశారు.

పోలంరెడ్డి నివాసంలో కొత్త సంవత్సర సందడి

విశాలాంధ్ర -కోవూరు: కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి నివాసంలో 2023నూతన సంవత్సరం సందడి ఆదివారం జరుపుకున్నారు. కోవూరు నియోజకవర్గం లో రెండు పర్యాయాలు ఎమ్మెల్యే గా ఉన్నపోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి కి ప్రజలతో పరిచయం ఏర్పడింది, టీడీపీ కేడర్ తోడు అయింది. ఇలా నియోజకవర్గం లో అందరికి సుపరచితులు, దీంతో అధికసంఖ్యలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి వచ్చి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఇచ్చిన విందులో పాల్గొన్నారు, ఆయన తనయుడు దినేష్ రెడ్డి కోవూరు టీడీపీ ఇంచార్జి పగ్గాలు ను ఇటీవల పట్టారు. ఇలా అందరితో మమేకంగా ఉన్నారు. ఈ క్రమం లో అధికసంఖ్యలో పోలంరెడ్డి నివాసనికి చేరుకొని తండ్రి, తనయుడును కలుసుకొని నూతన వేడుకలు తెలిపారు ఈ కార్యక్రమం లో నియోజకవర్గం నుండి 5మండలం టీడీపీ అధ్యక్షులు, టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానూలు ఉన్నారు, కోవూరు టీడీపీ అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి. కొడవలూరు టీడీపీ అధ్యక్షులు, అమరేంద్ర రెడ్డి. వీరేంద్ర, విడవలూరు మండలం నుండి చెముకల శ్రీనివాసులు, సత్యమ్ రెడ్డి, నాటకం రాణి వెంకట్ కొల్లా సునీల్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, బెల్లం కొండ విజయ్ కుమార్, ఫైరోజ్, బాలరవి, యాకసిరి రమణమ్మ, శ్యాం, మందా రవికుమార్ పాల్గొన్నారు.

వైయస్సార్ పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధి లోని దేవరపాలెం గ్రామంలో వైయస్సార్ పెన్షన్‌లలో భాగంగా నూతనంగా మంజూరైన పింఛన్లను వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేని ఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిలబెట్టు కుంటున్నారని కొనియాడారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రాజకీయాలకు అతీతంగా పింఛన్లను అందజేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఓవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున అమలు చేస్తున్నామన్నారు. రూరల్ నియోజకవర్గంలో ఇటీవల 2750 పింఛన్లకు సంబంధించి నోటీసులు రాగా వాటిలో 2300 పింఛన్లకు సంబంధించిన వెరిఫికేషన్ చేసి అర్హులుగా తిరిగి పంపా మన్నారు. వైసీపీ మండల కన్వీనర్ ఇందుపూరు శ్రీనివాసలరెడ్డి, శ్రీ వేదగిరి లక్ష్మిలి లినరసింహస్వామి దేవస్థానం చైర్మన్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు అల్లా బక్షు, సర్పంచ్ వేమిరెడ్డి అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

జనసేన కార్యాలయంలో న్యూ ఇయర్ సందడి

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: నెల్లూరు జిల్లా జనసేన పార్టీ కార్యాలయం లో ఆదివారం సందడి వాతావరణం నెలకొంది. జిల్లా జనసేన అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్, నెల్లూరు నగర జనసేన అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్ బాబు ను పలువురు జనసేన నేతలు కార్యకర్తలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పెద్ద ఎత్తున జనసైనికులు రావడంతో ఆ ప్రాంతంలో కోలాహలంగా మారింది.

కలెక్టర్, జేసీ, కమిషనర్, ఎస్పీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: నూతన సంవత్సరం సందర్భంగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు కలెక్టర్ కే వీ యస్ చక్రధర్ బాబుని, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్‌ని కమిషనర్ ని, యస్పీని మర్యాద పూర్వకంగా కలసి అధికారులకు, ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మన్నేపల్లి. పెంచల రావు, కార్యదర్శి నాయుడు, వెంకటస్వామి, అసోసియేట్ అధ్యక్షులు ఆంజనేయ వర్మ, కోశాధికారి బండారుపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కృష్ణంరాజు, ఏ వీ కిరణ్ కుమార్, సంయుక్త కార్యదర్శి యల్. పెంచలయ్య, మహిళా చైర్ పర్సన్ యు. చిన్నమ్మ, అరుణ,నెల్లూరు నగర అధ్యక్ష కార్యదర్శులు చిలకా రామకృష్ణారెడ్డి, దేగల మార్కండేయులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు అధికారుల శుభాకాంక్షలు

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: నూతన సంవత్సరం పురస్కరించుకుని కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు ను వారి క్యాంపు కార్యాలయంలో సంయుక్త కలెక్టర్ రోణంకి కూర్మానాద్, సెబ్ జెడి శ్రీలక్ష్మి, ట్రైనీ కలెక్టర్ జి విద్యాధరి, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, నుడా వైస్ చైర్మన్ టి బాపిరెడ్డి, నెల్లూరు, కావలి ఆర్డిఓలు ఏ మలోల, సీనా నాయక్, పలువురు జిల్లా అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధికారుల సంఘం ఆధ్వర్యంలో సమకూర్చిన 50 బెడ్ షీట్లను అనాథ ఆశ్రమాలకు ఉచితంగా పంపిణీ చేసేందు కోసం సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జిల్లా కలెక్టర్ కు అందజేశారు.

ఎస్‌టియు డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: నూతన సంవత్సర సందర్భంగా నెల్లూరు జిల్లా ఎస్టియు జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో మాజీ ఇరిగేషన్ మంత్రి పి అనిల్ కుమార్ యాదవ్ విద్యా శాఖ జేడీ సర్వీసెస్ మువ్వా రామలింగం 2023 ఎస్టీయూ డైరీ , ఎస్టియు క్యాలెండరును ఆవిష్క రించి ఎస్‌టియు నెల్లూరు జిల్లా కార్యవర్గానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు జి రాజ మనోహర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పన ఏడుకొండలు, జిల్లా ఆర్థిక కార్యదర్శి కె నరసింహం, రాష్ట్ర కార్యదర్శి వై అశోక్ బాబు, రాష్ట్ర కౌన్సిలర్ మహేష్, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు పి సుమన్, జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ రావు, జి వెంకటేశ్వ ర్లు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరం సందర్భంగా సంబరాల ర్యాలీ

విశాలాంధ్ర- ఉదయగిరి: ఉదయగిరి బస్టాండ్ సెంటర్ నుండి గంగిరెడ్డిపల్లిలోని మన ఫౌండేషన్ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి ఇంటికి బైకులు, కార్లతో ర్యాలీ గా వచ్చిన అభిమానులు.. మన్నేటి వెంకటరెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ నేపథ్యంలో అభిమానులతో కలిసి కేక్ కట్ చేసిన మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మన ఫౌండేషన్ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి మాట్లాడుతూ, అందరూ కూడా 2023 వ సంవత్స రంలో నియోజకవర్గం లోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. మన ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2023 వ సంవత్సరంలో ఇంకా మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలనే ఉద్దేశంతో ఉన్నానని, ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గంలోని అభిమానులు, బంధువులు, శ్రేయోభిలాషిలు పాల్గొన్నారు.

నూతన సంవత్సరవేడుకల్లో పెళ్లకూరు

విశాలాంధ్ర -కోవూరు: టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి జిల్లా ప్రజలు అందరికి ఆదివారం కొత్త సంవత్సరశుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన నివాసంలో టీడీపీ నేతలు అభిమానులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషి లు, పార్టీల కు అతీతంగా పెళ్లకూరుకు బొకేలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వేల సంఖ్యలో అన్ని వర్గాలు వారు అక్కడకు చేరుకొని ఆయన ఏర్పాటు చేసిన తేనేటి విందును స్వీకరించారు, ప్రజలను ఆప్యాయంగా పలకరించి నందువల్ల, శీనయ్య పై అభిమానం పెరిగింది, కరోనా వల్లఈ రెండు ఏళ్ళు ప్రజలు ఇబ్బందులు పడ్డ పరిస్థితి లు ఉన్నాయి, కోవూరు నియోజకవర్గం వర్గం లో ని టీడీపీ నాయకులు కు సుపరి చితులు పెళ్లకూరుకు ఇక్కడ పట్టు ఉండినందుకు, నియోజకవర్గం నుండి కూడ అభిమానూలు వచ్చి పూలమాలలు, శాలువాతో సత్కరించారు, ఏది ఏమైనా ప్రజల్లో దూసుకు పోయే స్వభావం ఉన్నందున ప్రతి ఒక్కరివద్ద మన్నల ను పొంది. టీడీపీ బలోపేతం కొరకు కష్టపడి పనిచేసే నాయకుడు నివాసములో నూతన సంవత్సరవేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కార్మికులు సంఘ నాయకులు, మధు, రమణయ్య, టీడీపీ నాయకులు, సోమా గోపాల్, సుధాకర్ రెడ్డి, పచ్చారి రవి. ఇనమడుగు, కోవూరు. దంపురు, మత్స్య కారులు, ఇందుకూరు పేట, బుచ్చి, కొడవలూరు, విడవలూరు. తదితరు లు మండలం నుండి వచ్చి వేడుకల్లో పాల్గొన్నారు, అదేవిదంగా పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి తనయుడు, రాకేష్ రెడ్డి, రెండో కుమారుడు, ఉన్నారు,

నడకతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నడకతో ఆరోగ్య కలుగుతుందని వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు నేతాజీ సుబ్బారెడ్డి అన్నారు. ఆదివారం నూతన సంవత్సర సందర్భంగా నెల్లూరు స్వతంత్ర పార్కులో గౌతమ బుద్ధ వాకర్స్ అసోసియేషన్ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నడువు నడిపించు ఆరోగ్యంతో జీవించు అనే ఒక నినాదంతో ఇంటర్నేషనల్ వాకర్స్ ఏర్పడిందని ఆయన అన్నారు. నడక వల్ల బీపీ షుగర్ ఒబేసిటీ మానసిక ఒత్తిడిని నివారించవచ్చన్నారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో జరిగేవి రెండు పండుగలే మాత్రమని ఒకటి జనవరి ఫస్ట్ న్యూ ఇయర్ రెండోది క్రిస్మస్ అని అన్నారు. గత రెండు సంవత్సరాల నుంచి కరోనా వల్ల చాలా ఇబ్బందులకు గురి అయ్యామని అవన్నీ మర్చిపోయి నూతన సంవత్సరంలో నూతన ఆశలు ఆశయాలతో జీవితం కొనసాగించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా నేతాజీ సుబ్బారెడ్డిని .ఎంవీ రెడ్డిని. ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో గౌతమ బుద్ధ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జయప్రకాష్ అరవ రాయప్ప డాక్టర్లు రమణయ్య .రాజు. సుబ్బారెడ్డి రమేష్ .విశ్వేశ్వర ప్రసాద్. సత్యం తదితరులు పాల్గొన్నారు. గౌతమ బుద్ధుడు విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

కమిషనర్ నివాసం లో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు నగర పాలక సంస్థ కమి షనర్ హరిత కు ఆదివారం నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లు వెత్తా యి. నగరపాలక సంస్థ లోని వివిధ విభాగాల అధికారులు సిబ్బంది కమిషనర్ హరిత ను ఆమె నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కమిషనర్ నివాసం సందర్శకుల తాకిడితో కళకళలాడింది.

కిక్కిరిసిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: నూతన సంవత్స రం సందర్భంగా నెల్లూ రు రూరల్ నియోజక వర్గం పరిధిలోని 26 డివి జన్లతో పాటు 18 గ్రామ పంచాయతీల పరిధిలోని వైసిపి నేతలు, కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు నెల్లూరు రూ రల్ ఎమ్మెల్యే కార్యాలయానికి ఆదివారం తరలి రావడంతో ఆ ప్రాంతం కిక్కిరిసిపోయింది. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నూతన సంవత్సర వేడుకలకు మొదటి నుంచే దూరంగా ఉంటున్న సంగతి తెలిసిందే. వైసిపి రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యా లయంలో అందుబాటులో ఉండడంతో ఆయనకు పలువురు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో ఆయనను సత్కరించి అభినందనలు తెలియజేశారు. కార్యాలయ ప్రాంగ ణంలో వైసిపి నేతలు, కార్యకర్తలు హర్షధ్వానాల మధ్య ఆయన కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. వైసీపీ సీనియర్ నేత కోడూరు కమలాకర్ రెడ్డి తో పాటు పలువురు కార్పొరేటర్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ నేతలు పాల్గొన్నారు.

బీటీఏ డైరీ, కాలెండరు ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: నెల్లూరులో దర్గామిట్ట లోని ఎంసియుపిఎస్ పాఠశాలలో బీటీఏ జిల్లా ప్రధానకార్యదర్శి చిట్టేటి రమేష్ ఆధ్యక్షతన బీటీఏ డైరీ, కాలెండరు, స్టిక్కర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా జిల్లా పరిషత్ సి.ఇ.ఓ భూపతి చిరంజీవి , నెల్లూరు జిల్లా మాజీ విద్యాశాఖాధికారి పి.రమేష్ బీటీఏ వ్యవస్థాపకులు నూకలపాటి రమణయ్య, బలపరిచిన తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి రమణారెడ్డి ఇందిరా డెంటల్ అధినేత డాక్టర్ పి.వివేకానంద రెడ్డి పాల్గొన్నారు. బీటీఏ డైరీ ని జిల్లా పరిషత్ సి.ఇ.ఓ భూపతి చిరంజీవి , మాజీ జిల్లా విద్యాశాఖాధికారి పి.రమేష్ ఆవిష్కరించారు. క్యాలెండరు ను ఎమ్మెల్సీ అభ్యర్థి రమణారెడ్డి , ఇందిరా డెంటల్ అధినేత డాక్టర్ పి.వివేకానంద ఆవిష్కరించారు. స్టిక్కర్ కాలెండరు ను బీటీఏ వ్యవస్థాపకులు నూకలపాటి రమణయ్య, జడ్‌పిహెచ్ఎస్ మరుపూరు ప్రధానోపాధ్యాయులు ఎ.రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సి.ఇ.ఓ చిరంజీవి మాట్లాడుతూ సంఘం లో పని చేస్తున్న ఉపాధ్యాయులందరూ కూడా మహనీయుల అడుగుజాడల్లో నడుస్తూ పిల్లలు కు మంచి భోధన అందిస్తూ గ్రామాలలోని యువకులకు మార్గ దర్శకులగా ఉండి వారిని చెడు వైపు గా నడవకుండా చూడాలని తెలియజేశారు. అదేవిధంగా మాజీ విద్యాశాఖాధికారి గారు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం లో బీటీఏ ని అభివృద్ధి చేసుకుంటూ ప్రభుత్వ

బడులకు అభివృద్ధి కి మీరంతా కృషి చేయాలని తెలియజేశారు. అదేవిధంగా బలపరిచిన తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ అభ్యర్థి రమణారెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని బీటీఏ నాయ కులు బాగా పని చేసి,ఉపాధ్యాయులకు మెరుగైన సర్వీసు ను అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం లో బీటీఏ రాష్ట్ర నాయకులు పల్లం వేణుగోపాల్ , పి.ఆదినారాయణ , డి.మాల్యాద్రి , ఊట్ల రఘు , జిల్లా నాయకులు పి.చిన్నయ్య , జి.శ్రీనివాసులు ,మాస.ప్రసాద్ , ఎ.శ్రీనివా సులు ,అనపల్లి శ్రీనివాసులు , కె.రవి , డి.ఎరుకులయ్య , పి.జి.డి కృపాల్ గారు,విడవలూరు మాధవవివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎంప్లాయిూస్ యూనియన్ నాయకుల శుభాకాంక్షలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు ఆర్టీసి డిపో ఎంప్లాయిూస్ యూనియన్ నాయకులు నూతన సంవత్సరం సందర్భంగా రాపూరు ఆర్టీసి డిపో ఎంప్లాయిూస్ యూనియన్ గౌరవా అధ్యక్షులు, తిరుపతి జిల్లా పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు కొండ్లపొడి రాఘవరెడ్డికి శాలువా, పూలమా లతో పుష్ప గుచ్చం అందించి నూతన సంవత్స ర శుభాకాంక్షలు తెలిపారు.

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీదాను కలిసిన కొండ్ల పోడి

విశాలాంధ్ర-రాపూరు: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీదా రవిచంద్రను నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం రాపూరు మండల స్థానికులు టీడీపీ తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొండ్ల పోడి రాఘవరెడ్డి బీదా రవి చంద్ర నివాసంలో శాలువ పూలమాలతో పుష్ప గుచ్చం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండల వైసీపీ నాయకులు మండలం లోని పిడూరు పాలెం గ్రామా నికి చెందిన వైసీపీ నాయకులు ఏడం మల్లికార్జున్ రెడ్డికి నూత న సంవత్సర వేడుకలు సందర్భంగా ఆదివారం మనుబోలు తహశీల్దారు కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో మనుబోలు సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కార్యా లయంలో విద్యుత్ ఏఈ కార్యాలయంలో, మండలం లోని అన్ని కార్యాలయాల్లో ప్రతి ఒక్కరికి స్వీట్లు

పంపిణీ చేశారు. ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా సోదరులకు స్వీట్లు పంపిణీ చేశారు. వారి కుటుం బాలు సుఖ సంతోషా లతో వర్ధిల్లాలని ఉద్యోగ రీత్యా ఉన్నత పదవుల అలంకరించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మనుబోలు ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, దాసరి మహేంద్ర వర్మ, పిడూరు పాలెం నాయకులు జయ శేఖర్ రెడ్డి ,శ్రీకాంత్ రెడ్డి, మనుబోలు నాయ కులు ముంగర రవీందర్ రెడ్డి, మన్నూరు పెంచలయ్య, మాజీ ఎంపీటీసీ చలగల దయాకర్ పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - కావలి : నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బా నాయుడు సమక్షంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు కావలి టీడిపి కార్యాలయంలో అంబరాన్ని అంటాయి. వందలాది సంఖ్యలో కావలి నియోజ కవర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు కార్యాలయం వద్దకు చేరుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. వచ్చిన వారందరికీ భారీ కేక్లను కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా టీడీపీ కుటుంబ సభ్యు లందరూ గజమాలలతో, పుష్పగుచ్చాలతో, పూల మాలలతో మాలేపాటి సుబ్బానాయుడు ని ఘనంగా సన్మానించారు.

సీపీఐ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: సంతపేటలోని సిపిఐ కార్యాలయంలో కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను సిపిఐ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ సిరాజ్ మాట్లాడుతూ జిల్లా ప్రజానీకానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2019 తర్వాత కరోనా మహమ్మారి వల్ల 2022 దాకా ప్రజలు నానా కష్టాలు అనుభవించారని, కరోనా మహమ్మారి దేశ ఆర్థిక వ్యవస్థ చిన్న భిన్నం చేసింది. ప్రజలు చాలామంది దేశ వ్యాప్తంగా చనిపోయారన్నారు. ప్రజలు ఉపాధి కోల్పోయా రన్నారు. వ్యాపారాలు దెబ్బతిన్నాయని, ఇలాంటి సందర్భంలో ప్రజలు ఇప్పుడిప్పుడే కోలుకునే సమయంలో మళ్లీ కరోనా దేశంలో విస్తరించే ప్రమాదం ఉందని హెచ్చరికలు జారీ చేస్తున్నారన్నారు. ఈ కొత్త సంవత్సరంలో అయినా ఈ కరోనా వల్ల ప్రజలకు ఎలాంటి నష్టాలు కలగకూడదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉండి కరోనా మహమ్మారి నుండి రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు రామరాజు, శాన్వాజ్ ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నాగౌస్, సర్దార్, గయాజ్, బాదుల్లా, ఖాన్,ముత్యాలు, గౌస్ బాషా,సాబ్జాన్ పాల్గొన్నారు.

పెంచిన పింఛను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర- ఉదయగిరి: రాష్ట్ర ప్రభుత్వం రూ.2500 నుంచి రూ.2750 పెంచిన పెన్షన్‌ను స్థానిక మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ఆదివారం పంపిణీ చేశారు. గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా అవ్వ తాతలకు ఇచ్చిన హామీని నెల పెట్టుకున్నారు అన్నారు ప్రభుత్వం వితంతువులకు వృద్ధులకు అందించే ఫంక్షను 2024 ఎన్నికల సమయానికి 3000 చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జన ఆంధ్రాలో దాదాపుగా 80 శాతం అమలు జరుగుతున్నాయని కొన్ని వాగ్దానాలు చేయని సంక్షేమ పథకాలు కూడా ప్రజలకు అందజేస్తున్నారని అన్నారు. అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్న ప్రభుత్వం ఏదైనా భారతదేశంలో ఉంది అంటే అది ఒక జగనన్న ప్రభుత్వమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రచార కార్యదర్శి శాంతి కుమారి, ఎంపీడీవో పి ఐజాక్, ప్రవీణ్, ఉప సర్పంచ్ షేక్ ముత్తుజ హుస్సేన్, సొసైటీ అధ్యక్షులు కల్లూరు రమణారెడ్డి, ఈవో నరసయ్య, మండలం వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బైరి నరేష్ పై జాతీయ మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు

- చిలకా ప్రవీణ్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: కోట్లాది ఆరాధ్య దైవమైన అయ్యప్పస్వామిపై చేసినా అనుచిత వ్యాఖ్యలు, హిందువులు మనోభావాలు దెబ్బతీసేలా బైరి నరేష్ మాట్లాడడం సరికాదని , ప్రపంచ మానవ హక్కుల సంస్థ ఆంధ్ర , తెలంగాణ వర్కింగ్ చైర్మన్ చిలక ప్రవీణ్ కుమార్ అన్నారు. దీనిపై జాతీయ మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేశారు . అయితే నాస్తికులుగా ఉండటం తప్పేమీ కాదు..అది వారి వ్యక్తిగతం అలా అని దేవుళ్ళని, ఓ మతాన్ని కించపరిచే హక్కు ఉండదు అని ప్రవీణ్ అన్నారు. మతాలని గౌరవించుకోవడం, ఎవరిని కించపర్చకుండా ఉండటం అనేది నేర్చుకోవాలి ఇటువంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన కూడా ఉందని ఆయన గుర్తు చేశారు.సమాజంలో ఎవరి మతాన్ని వారు అభిమానించుకోవాలి..పక్క మతాలని గౌరవించాలి..ఎవరి నమ్మకాలకు వారికి ఉంటాయి. వాటిని దెబ్బతీసే విధంగా సమాజంలో వివాదాలు సృష్టించే వారిని ఉపేక్షించకూడదు అని అయన అన్నారు. కొడంగల్ లో హిందువుల మనోభావాలను దెబ్బ తీస్తూ, అయ్యప్ప స్వామి పుట్టుకను అవమానిస్తూ, అయ్యప్ప స్వామి పై కించపరిచే వ్యాఖ్యలు చేసిన నరేష్ని కఠినంగా శిక్ష వేయాలంటూ, హిందూ సంఘాలు, అయ్యప్ప భక్తులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేశారన్నారు.ఇప్పటికే నరేష్ పై ఆంధ్ర, తెలంగాణ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. అని అయన పేర్కొన్నారు.

మంత్రి కాకాణికి శుభాకాంక్షలు తెలిపిన ఏడెం

విశాలాంధ్ర -మనుబోలు: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి మనుబోలు మండలం పిడూరు పాళెం వైసీపీ నేత ఏడెం మల్లి కార్జునరెడ్డి ఆదివారం పుష్ప గుచ్ఛం అందచేసి నూతన ఆంగ్ల సంవత్సరం శుభా కాంక్షలు తెలిపారు. ఈయన వెంట మనుబోలు ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వైసీపీ నేతలు పాల్గొన్నారు.

దళిత యువకుని పై వైసిపి ఎంపీటీసీ దాడి

- పెట్రోల్ బంక్ వద్ద కాళ్లతో, రాడ్డుతో దాడి
- సిసి కెమెరాలో రికార్డు
- ఏరియా వైద్యశాలలో యువకుడుకి చికిత్స

విశాలాంధ్ర - కావలి : రాష్ట్రంలో దళితులపై దాడులు ఆగడం లేదు. ముఖ్యంగా కావలి నియోజకవర్గంలో వైసీపీ నేతల మాటలు వినని వారిపై దాడులు చేస్తూనే ఉన్నారు. తాజాగా నెల్లూరు జిల్లా దగదర్తి మండలం ఉలవపాళ్ళ గ్రామంలోని పెట్రోల్ బంక్ లో పనిచేస్తున్న దళిత యువకుడిపై బోడిగుడిపాడు వైసిపి ఎంపీటీసీ మహేష్ నాయుడు శనివారం అర్ధరాత్రి దాడి చేశారు. ఉలవపాళ్ళ గ్రామంలో గ్రావెల్ ఎత్తుతూ డీజిల్ అవసరం కొరకు పెట్రోల్ బంక్ వద్దకు మహేష్ నాయుడు వెళ్ళగా, అక్కడ పనిచేస్తున్న తేజ అనే వ్యక్తి సర్వర్ పనిచేయటం లేదని వారికి తెలిపాడు. 'నేనెవరో తెలీదా? ఎంపీటీసీ మహేష్ నాయుడుని' అంటూ కాళ్లతో, రాడ్డుతో తీవ్రస్థాయిలో కొట్టి, చంపేస్తానని బెదిరించి నానా బూతులు తిడుతూ, ఎంతో భయానక వాతావరణం సృష్టించి అక్కడి నుండి వెళ్లిపోయారు. ఈ దృశ్యాలన్నీ పెట్రోల్ బంక్ లోని సిసి టివి కెమెరాల్లో రికార్డు అయ్యాయి. ప్రస్తుతం బాధితుడు తేజ కావలిలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వారం క్రితం టీడీపీ యువ నేత పైడి హర్ష వైసిపి నేతల వేధింపులు తాళలేక కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఇంటి ముందు పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. అతనిని ముందు కావలి లోని ప్రైవేట్ హాస్పిటల్ కు, అనంతరం నెల్లూరుకు, తరువాత చెన్నై కు తరలించారు. అతని పరిస్థితి ఇప్పటికీ విషమంగా ఉంది. కావలి విచ్చేసిన చంద్రబాబు నాయుడు కూడా ఎమ్మెల్యే అవినీతి, అక్రమాలను ప్రజలకు వివరించి, ఖబడ్దార్ ఎమ్మెల్యే అని హెచ్చరించారు. అయినప్పటికీ నేతల ప్రోద్బలంతో ద్వితీయ శ్రేణి నేతలు రెచ్చిపోతూ, దాడులకు తెగబడుతున్నారు.

నిరుపేదలకు అన్నదానం

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని కావేరిగుంట గిరిజన కాలనీలోని నిరుపేదలకు, పట్టణంలో రోడ్డు పక్కన ఉండే యాచకులకు ఆపద్భాంధవ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చెన్నై మహానగరంలో రైల్వే డిపార్ట్మెంట్ లో సీనియర్ టెక్నీషియన్ గా విధులు నిర్వర్తించి శనివారం పదవీ విరమణ చేసిన ఏ.వి.సామ్రాజ్య లక్ష్మి జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ దామ మధుసూధన రావు మాట్లాడుతూ ప్రతిరోజు ఒక్కరికి ఐనా అన్నం పెట్టాలి అనే నినాదంతో మొదలు పెట్టిన కార్యక్రమంలో భాగంగా నేడు 100 మంది పేదల ఆకలి తీర్చడం చాలా సంతోషం గా ఉందన్నారు. దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ ఉన్నామని తెలిపారు. నేటి దాత ఏ.వి.సామ్రాజ్య లక్ష్మి కి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

స్పందనను సద్వినియోగం చేసుకోండి: కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: ప్రజా సమస్యల పరిష్కార వేదికగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కమిషనర్ హరిత ఆకాంక్షించారు. సోమవారం కార్యాలయంలో జరిగే స్పందన వేదికలో సమస్యల పరిష్కారం కోసం 'డయల్ యువర్ కమిషనర్' కార్యక్రమంలో భాగంగా ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు 0861-2355678 నెంబరుకు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని, అనంతరం కార్యాలయంలో కమిషనర్ ను నేరుగా కలిసి సమస్యలను ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అందుకున్న సమస్యలను వీలున్నంత త్వరగా పరిష్కారం అందించేందుకు అన్ని విభాగాలను సమన్వయం చేసుకొని కృషి చేస్తామని కమిషనర్ తెలిపారు.

అంబరాన్నంటిన నూతన సంవత్సర వేడుకలు

అందరికీ పేరు పేరున శుభాకాంక్షలు తెలిపిన అజీజ్

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: నూతన సంవత్స రాన్ని పురస్కరిం చుకొని నెల్లూరు నగరంలోని హర నాథ పురంలోని అబ్దుల్ అజీజ్ నివాసం కోలా హలంగా మారింది. నూతన సంవత్సర వేడుకల సంబ రాలు అంబరాన్ని అంటాయి. టీడీపీ నాయకుల, కార్యకర్తల, అభిమానుల ఆనం దోత్సాహాల మధ్య నూతన సంవత్సర వేడుకలు ఆదివారం అత్యంత ఘనంగా జరిగాయి.పలువురు పాస్టర్ లు ప్రార్ధన చేసి దీవెనలు అందించారు. గజ మాలలు, పూలమాలలు, శాలువాలతో నాయకులు, కార్యకర్తలు సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో భారీ కేక్ ల కటింగ్ కార్యక్రమం జరిగింది. నివాసానికి విచ్చేసిన ప్రతి ఒక్కరిని పేరుపేరునా పలకరిస్తూ అబ్దుల్ అజీజ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో పార్టీ కార్యకర్త ప్రతి ఒక్కరూ నూతన ఉత్తేజంతో పనిచేస్తూ పార్టీ అధికారంలోకి తీసుకు వచ్చేందుకు కృషి చేయాలన్నారు.

ఎమ్మెల్యే కోటంరెడ్డికి సీఎం కార్యాలయం నుంచి పిలుపు

- అత్యవసరంగా రావాలని సూచన
- సాయంత్రం ఐదు గంటలకు ముఖ్యమంత్రితో భేటీ
- నెల్లూరు జిల్లాలో కీలక రాజకీయ పరిణామాలు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: వైసీపీని భుజాన మోసి మొదటి నుంచి నెల్లూరు జిల్లాలో పార్టీ ని బలోపేతం చేసిన వారిలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ముందు వరుసలో ఉంటారు. రెండుసార్లు శాసనసభ్యులుగా నెల్లూరు రూరల్ రాజ కీయాలను శాసిస్తున్న రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి కాసేపటి క్రితం ఫోన్ వచ్చింది. సోమవారం సాయంత్రం ఐదు గంటలకు వచ్చి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితో కలవాలని ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు సూచించారు.ప్రస్తుతం నూతన సంవత్సర వేడుకలకు దూరంగా రూరల్ ఎమ్మెల్యే కోటం రెడ్డి ఓ ప్రాంతంలో ఉన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు ఫోన్ చేయగానే వెంటనే వచ్చి కలుస్తామని ఆయన సమాధానం పంపారు. నెల్లూరు జిల్లా రాజకీయాలు ఉత్కంఠ కలిగిస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కు పిలుపు రావడం మరింత ఆసక్తి కలిగిస్తోంది.

పంచాయతీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మేజర్ పంచాయతీ కార్యాలయంలో నూతన సంవత్సర సందర్భంగా పంచాయతీ, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది, సచివాలయ కార్మికులు, కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యంలో కార్యాలయంలో సర్పంచ్ భూపతి జయమ్మ, ఉపసర్పంచ్ బత్తిన పట్టాభి రామిరెడ్డికి శాలువా, పూలమాలతో, పుష్ప గుచ్చాలు అందజేసి కేక్ కట్ చేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం పెంచిన పెన్షన్ లను అందించారు.

బత్తిన పట్టాబిరామిరెడ్డిని కలిసిన రాపూరు ఎఎంసి వైస్ చైర్మన్

విశాలాంధ్ర-రాపూరు: నూతన సంవత్సరం సందర్భంగా వైసీపీ రాష్ట్ర

రైతు విభాగం కార్యదర్శి బత్తిన పట్టాభి రామిరెడ్డిని వారి నివాసంలో రాపూరు మండల వ్యవసాయ మార్కెటింగ్ వైస్ చైర్మన్ గంగిశెట్టి వేంకటేశ్వర్లు, వైసీపీ మండల మైనారిటీ అధ్యక్షు లు డాక్టర్ ఖాదర్ బాషా, పట్టణ అధ్యక్షులు గుండు రాఘవయ్య, అంకమ్మ తల్లి టెక్స్ టైల్స్ అధినేత అంకయ్య యాదవ్, రమేష్ యాదవ్, నాయకులు కలిసి శాలువ, పూలమాలతో పుష్ప గుచ్చాలు అందించి కేక్‌ను ను కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

పెంచిన పింఛను పంపిణీ

విశాలాంధ్ర-రాపూరు: ప్రభుత్వం అవ్వతాతకు అంది స్తున్న పింఛను ఈనెల నుండి 250 రూపాయలు పెంచి 2,750 రూపాయలు అందిస్తున్న సందర్భంగా మండలం లోని తెగచర్ల గ్రామంలో వైసీపీ నాయకులు కొండయ్య యాదవ్ ప్రభు త్వం జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న పథకాల గురించి వివరిస్తూ వాలం టీర్లతో పాటు పంపిణీ చేశారు.

ఎస్పీతో గిరిధర్ రెడ్డి మర్యాద పూర్వక భేటీ

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: నూతన సంవత్స రాన్ని పురస్కరించుకొని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, ఎస్పీ విజయరావుతో ఆదివారం మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నెల్లూరు నగరంలో దారుణం

మహిళపై కత్తితో దాడి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: నెల్లూరు నగరంలోని కనక మహల్ సెంటర్లో ఆదివారం సాయంత్రం వెంకటేశ్వరపురం భగత్ సింగ్ కాలనీకి చెందిన విడవలూరు ముని అనే మహిళపై గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో దాడి చేసినట్లు తెలిసింది. స్థానికులు 107 సమాచారం అందించి చికిత్స నిమిత్తం తరలించినట్లు తెలిసింది. ఈ దాడికి గల కారణాలు తెలియ రాలేదు. సంతపేట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.

కలెక్టర్‌కు న్యాయమూర్తి శుభాకాంక్షలు

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: నూతన సంవత్స రం పురస్క రించుకుని కలెక్టర్ కె వి ఎన్ చక్రధర్ బాబు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సి. యామినిని వారి క్యాంపు కార్యా లయంలో మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రితో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ భేటీ

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరం లోని డైకాస్ రోడ్డు మంత్రి క్యాంపు కార్యాల యంలో వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డితో నెల్లూరు జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ వీరి చలపతి ఆదివారం సాయంత్రం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యా రు. ఈ సందర్భంగా మంత్రి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

మిన్నంటిన సంబరాలు

విశాలాంధ్ర-ముత్తుకూరు: నూతన సంవత్సర సంబరాలు మండలంలో ఆదివారం అంబరాన్నంటాయి. 2022 అర్ధరాత్రి 12 గంటలకు వెళ్ళిపోయి అనంతరం వచ్చిన 2023 కు స్వాగతం పలుకుతూ యువకులు చేసిన సంబరాలు అంబరానంటాయి. నూతన సంవత్సర ఘడియలు రాగానే బాణాసంచా కాలుస్తూ నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికారు. గత రెండేళ్లుగా కరోనా కారణంగా నూతన సంవత్సర వేడుకలు పెద్దగా జరుపుకునేందుకు వీలు లేకుండా పోవడంతో అలాంటి వైరస్ ఇబ్బందులు లేనందున పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి ఫామ్ హౌస్ లో వైసీపీ నాయకులు కేకులు కట్ చేసి పూలమాలలతో కన్వీనర్ ను ముంచేతారు. అలాగే మిఠాయిలు పంపిణీ చేశారు. కన్వీనర్ ప్రతి ఒక్కరిని పలకరిస్తూ అందరిని ఫామ్ హౌస్ లో జరిగిన సంబరాల్లో పాల్గొనేలా చేశారు. మామిడిపూడిలో వైసిపి సర్వేపల్లి నియోజకవర్గ సోషల్ మీడియా డైరెక్టర్ గౌస్ బాషా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఎంపీపీ గండవరపు సుగుణ నివాసంలో పలువురు ఆమెను, భర్త సూరిబాబును పూలమాలలు వేసి ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, సోషల్ మీడియా డైరెక్టర్లు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి బత్తినను కలిసిన షాదిమంజిర్, ఈద్గా చైర్మన్లు

విశాలాంధ్ర-రాపూరు: నూతన సంవత్సరం సంద ర్భం గా వైసీపీ రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి బత్తిన పట్టాభి రామిరెడ్డిని వారి నివాసంలో రాపూరు మండలం రాపూరు షాది మంజిర్ చెర్మన్ షేక్ గౌస్ పీర్, ఈద్గా కమిటీ చైర్మన్ బాబు(కోకిల) కమిటీ సభ్యులు చిన్న మస్తాన్, మొహమ్మద్, సయ్యద్ సాదత్, ముస్లీం సోదరులు కలిసి శాలువ, పూల మాలతో పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

వైసీపీ మండల కన్వీనర్ ని కలిసిన మండల ప్రజా పరిషత్ సిబ్బంది

విశాలాంధ్ర-మనుబోలు: మనుబో లు మండ ల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది మనుబోలు మండల వైసీపీ కన్వీనర్ బొమ్మిరెడ్డి హరి గోపాల్ రెడ్డిని ఆదివారం వారి నివాసం వద్ద కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సిబ్బం దికి హృదయ పూర్వక స్వాగతం పలి కారు. కొత్త సంవత్సరంలో ప్రభుత్వ సిబ్బంది, యావన్మంది ఆరోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని దీవించారు. ఈ కార్యక్రమంలో మనుబోలు మండల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రవికుమార్, విస్తరణధికారి డాక్టర్ రమణయ్య, సీనియర్ అసిస్టెంట్ అరుణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ హరిహర రెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ సుబ్రహ్మణ్యం, వైసీపీ నాయకులు భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

నూతన పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-మనుబోలు: మనుబో లు మండలం జట్ల కొండూరు పంచా యతీ వైస్ ప్రసిడెంట్ ఆవల తులసిరామ్ యా దవ్ ఆధ్వర్యంలో ఆదివా రం పింఛన్ పంపిణీ కార్యక్రమం సాగింది. ఎన్నికల హామీ లు ఇచ్చిన ప్రకారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేటి నుంచి పింఛన్ల నగదును 2750 రూపాయలకు పెంచడం తోపాటు నూతన పింఛన్లు మంజూరు చేయడంతో వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు తులసీరామ్ యాదవ్ ఇంటింటికి వెళ్లి నూతన పెంచిన నగదును అందజేశారు. ఈ సందర్భంగా తులసి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న యువత సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని వివరించారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి వారి ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం సచివాలయం కన్వీనర్ మంద రేణుకమ్మా, మీదుగా పెరిగిన పింఛన్‌లు పంపిణీ చేశారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి వచ్చిన తరువాతే తమ గ్రామం అభివృద్ధి జరిగిందని ఆవుల తులసి రామ్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిరాజ్, జీవిత, ప్రసాద్, వెంకయ్య, మల్లయ్య, గున్నడు, వెంకటేశ్వర్లు, పింఛన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

సోమిరెడ్డి, బీద లకు శుభాకాంక్షలు తెలిపిన అజీజ్

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: నూతన సంవత్సరాన్ని పురస్కరిం చుకొని నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జ్ అబ్దుల్ అజీజ్ ఆదివారం మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర లను నగరంలోని వారి నివాసాలలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపా రు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న వేళ అందరికీ శుభం కలగాలని కోరుకుంటున్నానన్నారు.

పెంచలకోన క్షేత్రంలో మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర- రాపూరు: నూతన సంవత్సరం సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన లో వెలసిన పెనుశిల లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకునేందుకు వస్తున్న భక్తులకు వైద్య పరీక్షలు నిమిత్తం అదివారం రాపూరు మండలం లోని వేపినాం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ సూర్య ధర్మేంద్ర వారి వైద్య బృందం వారిచే నిర్వహించారు. గత రెండు రోజులుగా మూడు షిఫ్టులు, షిఫ్టికు ఐదుగురు చొప్పున మెడికల్ క్యాంపు నిర్వహి స్తున్నామని అక్కడవచ్చేభక్తుల కి ఏ ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలతో మందులు అందించారు. షుగర్ పరీ క్షలు, బీపీ చెక్ చేయడం, దీర్ఘకా లిక వ్యాధులైన షుగరు బిపి వాటికి సంబంధించిన మందులు అందించారని తెలిపారు. ఈ క్యాంప్ లో వైద్య సిబ్బంది ఎంపిహెచ్ ఈఓ సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, క్యాంపు నిర్వహించారని డాక్టర్ సూర్య ధర్మేంద్ర తెలిపారు.